# కర్నూలు | నంద్యాల వార్త

28 జూన్ 2025 శనివారం పేజీలు 4


## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం.. రూ.4.78కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్27, ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు శుక్రవారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,78,54,875/-ల నగదు రాబడిగా లబించింది. కాగా ఆలయ హుండీల రాబాడిని భక్తులు గత 31రోజుల్లో సమర్పించడం జరిగింది. అదేవిధంగా 842-యుఎస్ఏ డాలర్లు, 121-సౌదీ రియాలా ్స, 145-యుఏఈ దిర్హమ్స్, డాలర్లు, 218-కువైట్ దినార్, 200యుకే పౌండ్స్, 08 సింగపూర్ డాలర్లు, 35-ఇంగ్లాండు పౌండ్స్, 10- కెనాడ డాలర్లు, 20-ఎ.యు.ఎస్ డాలర్లు, 30-హంకాంగ్ డాలర్లు, 600-శ్రీలంక రూపీస్, 15-ఈరోస్, 70-మలేషియా రింగిట్స్, మొదలైన విదేశీ కరెన్సీకూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి. కాగా అప్రైజర్ రాని కారణంగా ఈరోజు జరిగిన హుండి లెక్కింపులో బంగారు, వెండి లెకి ్కంచలేదు. ఈ రోజు లబించిన బంగారు, వెండిని కూడా తిరిగి హుండిలోనే సమర్పించడం జరిగింది. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, డిఈఓ ఆర్.రమణమ్మ, ఎస్.మోహన్, జిల్లా దేవదాయశాఖ అధికారి నంద్యాల, అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## శ్రీశైలం రిజర్వయర్‌కు.. పెరిగిన వరద నీరు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్27, ప్రబాతవార్త**

శ్రీశైలం రిజర్వయర్‌కు బారిగ ఆవరద నీరు పెరిగింది. ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జలాశయాల నుండి వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం కలకళను సంతరించుకుంటుంది.. ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల గుండా 21919క్యూసెక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 86,406 క్యూసెక్యుల నీరు మొత్తం 1,08,325 క్యూసెక్యుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. ఈ క్రమంలోనే శుక్రవారంనాటికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం సాయంత్రం 6గంటల సమయానికి 865.70 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 125.1322టియంసిలుగా నమొదు అయింది. రిజర్వయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 885.00 అడుగులు, నీటినిల్వ సామర్ధ్యం 215.8070 టియంసిలుగా ఉంటుంది. కాగా ఉదయం సమయంలో కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో 0.178 మిలియన్ యూనిట్ల విధ్యుత్, ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో 0.000 మిలియన్ యూనిట్ల ఉత ్పత్తిని గావించారు.



## తల్లికి వందనం తూట్లు.. నగదు కోసం తల్లుల పాట్లు..!

- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తల్లిదండ్రులు..
- రెవెన్యూ లీలలు..భూములు లేని వారికి ఉన్నట్లు ఆన్‌లైన్‌లలో..

"రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం పథకానికి తూట్లు పడ్డాయి.. పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి రూ.15వేలు ఇస్తామని ఎంతో ఆర్భాటంగా ఈ పథకాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించాడు.. దీంతో ఈ నెల 12వ తేది నుండే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ అయింది.. కాగా ఈ పథకానికి కాస్తా తూట్లు పడడంతో నగదు కోసం తల్లులు పడరాని పాట్లు పడుతున్నారు.. ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తల్లులు తిరుగుతున్నారు.. కారణం చాలా మంది పిల్లలకు సంబందించి వారి కుటుంబంలోని వారికి ఎక్కువ శాతం భూముల ఉన్నట్లు చూపడమే.. కానీ భూములు మాత్రం లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు"..



**కోసిగి, జూన్ 27, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాలనలో ప్రధాన పాత్ర పోషించేది రెవెన్యూశాఖ..ఆ శాఖ లీలలు ఇటీవల కాలంలో అధికం కావడంతో ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకం కోసం తల్లులు పడరాని పాటు ్ల పడుతున్నారు..తల్లికి వందనం పథకం వర్తించేందుకు ప్రభుత్వం వివిధ ఆంక్షలు విధించింది.. అందులో రెవెన్యూ లీలలులో భాగంగా తక్కువ భూములు ఉన్న వారికి ఎక్కువ భూములు ఉన్నట్లు మీ-భూమి పోర్టర్‌లో చూపించడంతో దీనినే ఆధారంగా తీసుకుని 50 శాతం తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు జమ కాకుండా వారికి మీరు ఎక్కువ భూమి కలిగి ఉన్నారని అనర్హులుగా ప్రకటిస్తున్నామని సచివాలయాలలో చూపించడంతో తల్లులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.. ఈ సమస్యను పరిష్కారించాలని సచివాలయం, రెవెన్యూఅధికారులు తప్పించుకుంటూ తల్లికి వందనానికి ప్రభుత్వం కోత విధించడానికి వారు పరోక్షంగా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది.. వాస్తవానికి ప్రభుత్వనియమ నిబంధనలు ప్రకారం అర్హతలు ఉన్న వారికి కూడా ఈ ఏడాది 50 శాతం తల్లులకు తల్లి ్కి వందనం నగదు వారి ఖాతాల్లో జమ కాలేదు..కారణాల కోసం సచివాలయాల వద్దకు వెళ్తితే మీకు కారు ఉందని, 13 సెంట్లు భూమి ఉన్న వారికి 13 ఎకరాలు ఉందని, 24 సెంట్లు భూమి ఉన్న వారికి 24 ఎకరాలు ఉందని కారణాలను సచివాలయ అధికారులు చూపించడంతో తల్లులు ఖంగుతింటునా ్నరు.. వారి ఆధార్ కార్డులను పరిశీలిస్తేతమకు ఎంత భూమి ఉందో అంతే చూపించడంతో 1బి అడంగల్‌కు దరఖాస్తు చేయగా భూమి వివరాలు రాకపోవడంతో తమకు ఉన్న వాస్తవ భూమివివరాలతో సచివాలయంలో గ్రీవెన్స్‌లో అర్హత పత్రాలు అందించడం జరుగుతోంది.. కాగా సచివాలయ గ్రీవెన్స్‌లో డిజిటల్ అసిస్టెంట్ వీటిని నమోదుచేయడం లేదని వాపోతున్నారు..ఒకవేళ వీటిని నమోదు చేసుకున్న తరువాత ఈ వివరాలు ఎవరికి వెళ్తున్నాయని అడిగితే తమకు తెలియదని చెప్పుతుండడం విశేషం..ఈ విషయంలో పలువురు తల్లులు తమకు ఇంత భూమి లేదని ఎలా వచ్చిందని అధికారులను నిలదీస్తున్నారు.. అంతేకాక ఇటీవల బదిలీలపై వచ్చిన విఆర్‌వోలకు బాధితులు ప్రశ ్నించగా తమకు మీరు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన వాటికి మాకు లాగిన్ ఇవ్వకపోవడం వల ్ల మాకుతెలియదని చెప్పుతుండడం విచారకరం..



**రెవెన్యూ కార్యాలయం పరిస్థితి:**

తమకు భూములు లేకున్నప్పటికి ఎక్కువగా ఉన్నట్లు చూపించడం జరిగిన నేపథ్యంలో బాదితులు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లితే గత పది రోజులుగా తహాశీల్దార్ లేకపోవడం విశేషం..అయితే సంబందింత సర్వేయర్‌ను విచారిస్తే మీ భూమి వేరే వాళ్ల వద్ద లింక్ అయ్యి ఉంటుందని దానినిసబ్ డివిజన్ చేసుకుని మార్చాలని దానికి తగిన ఫీజు డ ి జి ట ల

• వివరాలు 2లో

### తుంగభద్ర ప్రాజెక్ట్ 124వ నీటిపారుదల సలహా..
## కమిటీ సమావేశం

**కర్నూలు జూన్27 ప్రభాతవార్త ప్రతినిధి :**

వర్షాకాలంలో తుంగభద్ర ప్రాజెక్ట్ యొక్క 124వ నీటిపారుదల సలహా కమిటీ సమావేశంలో, ఛైర్మన్ సమావేశంలో ఉన్న అందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు సభ్యులతో మరియు నీటిపారుదల అధికారులు, జిల్లా కలెక్టర్లు మరియు వ్యవసాయ అధికారులతో వివరంగా చర్చించి ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు

**పరిష్కరించబడింది:** కాలువ పేరునీటి సరఫరా వ్యవధితుంగభద్ర ఎడమ ప్రధాన కాలువతేది 02.07.2025 15.07.2025 2000 16.07.2025 31.07.2025 3000 మరియు తేదీ:01.08.2025 నుండి 30.11.2025 వరకు 4100 క్యూసెక్కులుగా లేదా ఈ కాలువ కింద నీటి లభ్యత వరకు, ఏది ముందు అయితే అది.తుంగభద్ర కుడికాలువ ఎగువ కాల్వ.తేదీ: 10.07.2025 నుండి 31.07.2025 వరకు సగటున 700 క్యూసెక్కులు 01.08.2025 30.11.20250 1300 క్యూసెక్కులుగా లేదా ఈ కాలువ కింద నీటి లభ్యత వరకు, ఏది ముందు అయితే అది.తుంగభద్ర కుడికాలువ దిగువ లెవల్ కెనాల్ తేది : 10.07.2025 నుండి 31.07.2025 సగటున 500 క్యూసెక్కులు 01.08.2025 30.11.2025 8 650 క్యూసెక్కులు లేదా ఈ కాలువ కింద నీటి లభ్యత వరకు, ఏది ముందు అయితే అది.రాయ బసవన్న కాలువ తేదీ: 01.06.2025 నుండి 30.11.2025 వరకు, ఈ కాలువ కింద సగటు నీటి లభ్యత 220 క్యూసెక్కులు లేదా ఏది ముందు అయితే అది వరకు మాత్రమే ఇది వర్తిస్తుంది.తుంగభద్ర ఎడమ గట్టు ఎగువ కాలువ తేదీ: 01.07.2025 నుండి, 25 క్యూసెక్కుల వరకు లేదా రిజర్వాయర్ నీటి మట్టం 1585 అడుగులకు చేరుకునే వరకు, ఏది ముందు అయితే అది. నది అనుబంధం నది సప్లిమెంట్ ఫ్యాక్టరీతో సహా, దాదాపు 150 క్యూసెక్కులు.స్పీకర్శ్రీ శివరాజ్ ఎస్. తంగడ్గి ఇరిగేషన్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్

## జిల్లా క్రైమ్ మీటింగ్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్

: అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలి.
: రాత్రి వేళల్లో గస్తీని పటిష్ట చేయాలి.
: మహిళలపై జరిగే నేరాల నివారణకు చర్యలు




**కర్నూలు, జూన్ 27, ప్రభాతవార్త :**

శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి గట్టిగా పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీలు బాగా చేయాలన్నారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ తో రాత్రి గస్తీలలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. నేర పరిశోధనలలో నిందితులను గుర్తించడంలో వేలి ముద్రల విశ్లేషణ యొక్క ప్రాముఖ్యత చాలా ఉందన్నారు. సిసియస్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. దొంగతనాల నివారణకు , ప్రాపర్టీల రికవరికి కృషి చేయాలన్నారు. బేసిక్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు పాటించాల్సి న విధులు, నైతిక ప్రమాణాలు, రోల్ కాల్స్, చట్టాన్ని అమలు చేయడంలో ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పోక్సో కేసులలో నివేదికలు త్వరగా సిద్ధం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాల న్నారు. రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించాలన్నారు. రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి విషయాల పట్ల పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా పోలీసు అధికారులు బ్రీఫింగ్ చేయాలన్నారు. సచివాలయ మహిళా పోలీసుల విధుల గురించి ఆరా తీశారు. విధుల పట్ల వారి సేవలను సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.



## కార్మిక కర్షక సంక్షేమమే మాధ్యేయం : ఎమ్మెల్యే కోట్ల

- భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి నాయకత్వం కోట్లనే : ఎంపీ బైరెడ్డి శబరి
- పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై కార్మికుల హర్షం
- కార్మికులు యాజమాన్యం ఐక్యతతో ఫ్యాక్టరీని నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే కోట్ల
- కోట్ల, బైరెడికి సిమెంట్ నగర్‌లో ఘనస్వాగతం



**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కార్మికుల కర్షకుల ఇతరవర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం, కోట్ల కుటుంబ ధ్యేయమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తులో మంచి నాయకత్వం కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ప్రముఖ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పున:ప్రారంభానికి వారు హాజరయ్యారు. ఈసందర్భంగా ఫ్యాక్టరీ కార్మికులు గ్రామస్థులు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరికి ఘనస్వాగతం పలికారు. ఫ్యాక్టరీకి చేరుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పున:ప్రారంభించి





యువతకు ఉపాధి కల్పించేలా కృషిచేస్తానని నాడు మాట ఇవ్వడం జరిగిందని ఆ మేరకు ఫ్యాక్టరీ పునఃప్రారంభం జరిగిందని దీనిని కార్మికులు, యాజమాన్యం సమన్వయంతో కొనసాగాలని హితవు పలికారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాజమాన్యం వ్యవహారించాలని అలాగే ఫ్యాక్టరీ నిర్వహణలో కార్మికులు కీలకపాత్ర వహించి నిరంతరం ఫ్యాక్టరీ కార్యకలాపాలు కొనసాగేలా సహకరించుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీ బైరెడి ్డ శబరి మాట్లాడుతూ డోన్ నియోజకవర్గానికి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా రావడం అదృష్టమన్నారు. జయసూర్యప్రకాష్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పట్ల జనం చూపుతున్న ఆదరణ మంచి నాయకత్వానికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి నాయకత్వంగా నిలుస్తుందన్నారు. కార్మికులకు ఇచ్చిన మాట కోసం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యానికి వున్న ఆర్థిక సమస్యలు సహితం పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించడం వల్లే నేడు ఫ్యాక్టరీ పున:ప్రారంభం అయిందన్నారు. ఇలాంటి నాయకత్వం ఉండడం ఎంతో అదృష్టమని దీనిని కార్మికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన సిమెంట్ లోడ్‌లను జెండా ఊపి ప్రారంభించారు. వారితో పాటు టిడిపి నాయకులు యల్లా నాగయ్య, పోలూరు రాఘవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బుగ్గన ప్రసన్న లక్ష్మీ, భీమేశ్వర్‌రెడ్డి, సుభాన్, మోజేష్, రామసుబ్బయ్య, రాముడు, శ్రీనివాసులు, రాజేష్, మద్దయ్య, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, వర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, శివ, ఉన్నం చంద్రశేఖర్, సుధాకర్, తిరుమలేష్ చౌదరి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ఫ్యాక్టరీ ప్రతినిధులు, కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో ప్రారంభమైన.. మొహరం వేడుకలు

- చరిత్రలో మొదటిసారిగా ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు ప్రారంభం
- రూ.10 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు
- హాజరయిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి
- హైదారాబద్, ఆంధ్రాలో బనగానపల్లె మొహరం వేడుకలకు ప్రాధాన్యత
- బనగానపల్లెలో హిందూ, ముస్లీంల ఐక్యతకు ప్రతీక మొహరం



**బనగానపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:**

హిందూ, ముస్లీం ఐక్యతకు ప్రతీకగా మొహరం వేడుకలు గురువారం ఎంతో అట్టహాసంగా ప్రారంభమై పీర్ల సందడి మొదలైంది. 10 రోజుల పాటు జరిగే ఈ సంతాప దినాలు 10వ రోజు షహతత్‌తో ముగుస్తాయి. అయితే బనగానపల్లె చరిత్రలో మొదటిసారిగా స్థానికంగా జరిగే మొహరం వేడుకలకు కూటమి ప్రభుత్వం రూ.10 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈనేపథ్యంలో గురువారం నెలవంక కనబడగానే నవాబు వంశీకుల ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ఉన్న అస్థానంలో అంలంలను కూర్చొబెట్టె కార్యక్రమంలో నవాబు వంశీకుడు మీర్ ఫజల్ అలీఖాన్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి పాల్గొని బంగారు పీర్ల పులసేరదట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

ఆంధ్రలో బనగానపల్లెలో మొహరం వేడుకలకు ప్రాధాన్యతః రాయలసీమలో మొహరం పండుగ







వేడుకలు సీయా మతస్థులు సంతాపదినాలుగా పాటించిన సున్నీతెగకు చెందిన ముస్లీంలు హిందూవులు కూడ పీర్ల పండుగ పేరిట చావిడిలలో పీర్లను కూర్చొబెట్టి ఫాతేహాలు సమర్పించి తమ కోర్కెలు నేరవేరితే ముడుపులు చెల్లిస్తారు. రాయలసీమలో ఈ పండుగ పీర్ల పండుగగా పిలుస్తారు. ఇక బనగానపల్లె సంస్థానాన్ని 1665 నుంచి నవాబుల ఎలుబడిలో ఉంది. హైదరాబాద్‌ను పాలించిన నిజాం వంశీయులైన షియా మతస్థులు ఈ సంస్థానాన్ని స్వాతంత్ర్యం వచ్చే వరకు పాలించారు. దీంతో హైదరాబాద్‌లో నిర్వహించినట్లుగానే బనగానపల్లె నవాబులు ఇక్కడ పదిరోజుల పాటు మొహరం వేడుకలను సంతాపదినాలుగా పాటిస్తు వస్తున్నారు. స్వాతంత్ర్యం అనంతరం బనగానపల్లె సంస్థానం భారతదేశంలో విలీనం అయినప్పటికి నవాబు వంశీకులు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఎప్పటిలాగే బనగానపల్లెలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ మొహరం వేడుకలను కొనసాగి స్తున్నారు. మొహరం నెలలో నెలవంక కనిపించగానే స్థానిక ఆస్థానంలో నవాబుల వంశీకుడైన మీర్ ఫజిల్ అలీఖాన్ కర్బలా యుద్ధంలో వీరమణం పొందిన హాజరత్ హిమాం ఉశేన్ సోదరుడు...

• వివరాలు 2లో

## భార్యను.. హత్య చేసిన భర్త..!

- సూగూరు గ్రామంలో ఘోరం..
- భార్యపై బండి గుంజతో దాడి
- విచారణ చేస్తున్న పోలీసులు
- భర్తపై కేసు నమోదు



**మంత్రాలయం, జూన్27, ప్రభాతవార్త;**

నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో ఘోరం జరిగింది. భార్య, భర్తల ఘర్షణలో భర్త భార్యను హత్య చేశాడు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో అలజడి రేగింది. వివరాలు మేరకు.. గ్రామానికి చెందిన బోయ హనుమంఉ, లక్ష్మిదేవి(43) భార్య, బభ్తలు. వీరు కుటుంబ సమస్యలతో తరచూ గొడ పడుతుండేవాడు. అయితే గురువారం రాత్రి మరోమారు భార్య, భర్తలు గొడవ పడ్డారు. గొడవపడ్డ సమయంలో తీవ్ర ఆవేశానికి గురైన భర్త హనుమంతు తన భార్యను బండి గుంజతో దాడి చేశాడు. భార్య అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం లక్ష్మిదేవిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే లక్ష్మిదేవి మృతిచెందినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుని వివరాలు సేకరించారు. ఈ దంపతులకు నలుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ తెలిపారు.

# బనగానపల్లెలో ప్రారంభమైన.. మొహరం వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి ) :** హజరత్ అబ్బాస్ అలీ ఆలంలను నిలిపి ఫాతేహాలు సమర్పిస్తారు. పట్టణంలో ముస్లీం సోదరులే కాక హిందూవులు కూడ పలు ప్రాంతాల్లో చావిడిలలో పీర్లను కూర్చొబెట్టి పూజలు నిర్వహిస్తారు. ప్రధానంగా నెలవంక కనిపించిన ఏడవ రోజు చిన్న సరిగెసు, 8వ రోజు మధ్య సరిగెసు, 9వ రోజు పెద్ద సరిగెసు పేరిట పీర్లను ఊరేగిస్తారు. రాత్రి జరిగే వేడుకలు చూసేందుకు చుట్టుపక్కల వున్న గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తారు. మొహరం నెల వచ్చిందంటే ఎక్కడ చూసినా పీర్ల చావిడిల వద్ద తప్పట్ల చప్పుళ్ళ, హసన్ వుశేన్‌ల నామస్మరణతో ఛాతిపై కొట్టుకుంటూ ఊరేగింపులతో సందడిగా ఉంటుంది. కర్బలా యుద్దం లో చివరగా ఎజిద్ సైన్యాన్ని ఎదిరించి హాజరత్ ఇమామ్ ఉశేన్ వీరమణం చెందిన రోజును అసురాగా పాటిస్తారు. 10వ రోజు బనగానపల్లెలో నవాబు కోట నుంచి నవాబు వంశీకుడు మీర్ ఫజిల్ అలీఖాన్ ఆలం ఊరేగింపు ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమై అస్థానం పాత పోలీస్‌స్టేషన్, పాత బస్టాండ్, పొట్టి శ్రీరాములు విగ్రహాం కూడలి మీదుగా జు ర్రేరు గట్టుకు చేరుకొని పీర్లపై నీళ్ల చల్లి దట్టిలను తిరిగి ఒక పెట్టెలో ఉంచడం పీర్ల పండుగ ముగుస్తుంది. అయితే పీర్ల వెంట షియా ముస్లింలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కర్బలాలో ఎజిద్ సైన్యాన్ని ఎదుర్కొన్న హసన్, ఉశేన్ కుటుంబీకుల యుద్ధ సన్నివేశాలను తలచుకుంటూ మాతం నిర్వహిస్తారు. ఎదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ సాగే ఈ ఊరేగింపు తిలకించేందుకు పెద్ద ఎత్తున హిందూ, ముస్లీం సోదరులు తరలివస్తారు. రాష్ట్ర విభజనకు ముందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తరువాత బనగానపల్లెలో జరిగే ఈమొహరం వేడుకలకు రెండవ ప్రాధాన్యతగా ఉండేది. విభజన అనంతరం నవ్యాంధ్రలో బనగానపల్లెకే మొదటి ప్రాధాన్యత లభి స్తుంది. కాగ ఈసారి కూటమి ప్రభుత్వం మొహరం వేడుకలకు రూ.10 లక్షల నిధులు కేటాయించడం ప్రభుత్వ లాంఛనాలతో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రారంభ వేడుకల అధికారికంగా హాజరుకావడం విశేషంగా చెప్పవచ్చు. అమరవీరుల త్యాగనిరతికి ప్రతీక మొహరం: వివరాల్లోకి వెళ్లితే హిందువులకు చైత్రమాసం, క్రిస్టియన్లకు జనవరి మాసం ప్రారంభమాసం ఎలాగో ఆ విధంగా ఇస్లాం క్యాలెండర్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ముస్లీం సోదరులకు మొహరం నెలతో తొలిమాసం ప్రారంభం అవుతుంది. ఇజ్రిశకం ప్రకారం 1446 సంవత్సరం జూలహిజ్ చివరి మాసం ముగిసిన వెంటనే చంద్రమాన కాలాన్ని పాటించే ముస్లీంలకు మొహరం నెలలో నెలవంక కనిపించగానే 1447 సంవత్సరం ప్రారంభం అవుతుంది. అయితే 1500 సంవత్సరాల క్రితం ఇదే నెలలో ప్రస్తుత ఇరాక్‌లోని కర్బలాలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ధర్మ సంస్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనుమళ్లు అయిన హాజరత్ ఇమాం వుశేన్ కుటుంబీకులు ఎజిద్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పదిరోజుల పాటు వీరోచిత పోరాటం చేసి అసువులు బాసిన నెల కావడంలో ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరం ప్రథమ మాసం మొహరం అయిన పుటికి ఇదే నెలలో ధర్మ పరిరక్షణ కోసం హాజరత్ ఇమామ వుశేన్ కుటుంబీకులు కర్బలాలో 10 రోజుల పాటు జరిగిన యుద్దంలో వీర మణం పొందదంతో వారి త్యాగ నిరతికి సంతాపసూచకంగా వారిని గుర్తుకు చేసుకుంటూ పదిరోజుల పాటు సంతాప దినాలు పాటిస్తారు. అసుర్‌ఖానాలో యుద్దంలో వీరమణం పొందిన హాజరత్ ఇమాం వుశేన్ వారి కుటుంబీకుల పేరిట అసుర్‌ఖానాల్లో ఆలంలను (పీర్ల చావి డిలో పీర్లను)కూర్చొబెట్టి ఫాతేహాలు సమర్పిస్తారు. అనాడు కర్బలా మైదానంలో ఇమామ్ వుశేన్ వారి కటుంబ సభ్యులు ప్రజాస్వామ్య పరిరక్షణకు చిందించిన రక్తపు చినుకులు వారి త్యాగ నీరతిని ధర్మసేవా పరాయణతను తెలిపే మచ్చుతునకలుగా ప్రతిఒక్కరి మదిలో నిలిచిపోవడంతో ఆ త్యాగమూర్తులను స్మరిస్తు నివాళిగా పదిరోజుల పాటు జరుపుకుంటున్న సంస్మరణ మాసం మొహరం.

## తల్లికి వందనం తూట్లు.. నగదు కోసం తల్లుల పాట్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చెల్లించాలని చెప్పుతూ చేతులు దులుపుకుంటున్నారని తల్లులు వాపోతున్నారు..ఇక ఈ నెల 30వ తేది లోగా అనర్హులు తమ అభ్యంతరాలను తొలగించకుంటూ సచివాలయాల్లో నివేదిక సమర్పించాలని ప్రభుత్వంసూచించడంతో అధికారులు ఆ దిశలో పని చేయకుండా కాలయాపన చేస్తూ తప్పించుకుంటున్నారని పలువురు తల్లులు ఆవేదన వ్యక్తం చేసారు..జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్పందించి ఉమ్మడి యాజమాన్య భూములు తప్పించి వెంటనే సబ్ డివిజన్ చేసి ఒరిజనల్ ఆధార్‌కార్డుకు లింక్ అయినభూములును పరిగణలోకి తీసుకుని తగు నిర్ణయం తీసుకుని తహాశీల్దార్‌లకు సూచనలు అందించాలని కోరుతున్నారు.

## శ్రీశైలంలో మాదిగ దండోర కమిటిలు ఏంపిక



**శ్రీశైలంప్రాజెక్ట్, జూన్27, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక ఆధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.ఎస్.జాతీయ ఆధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ సలహ మేరకు శ్రీశైలం గ్రామంలో ఎమ్మార్పిఎస్ అనుబంద సంఘాల కమిటిలను నిర్మాణము చేయడం జరిగిందని శ్రీశైలం మండలం ఎమ్మార్పిఎస్ ఇంచార్జ్,జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్ మాదిగ శుక్రవారంనాడు తెలిపారు.ఈక్రమంలోనే కో ఇన్‌చార్జ్‌లు దారివేముల శ్రీనివాసు మాదిగ,గ్రామ ఆధ్యక్షడిగా శంఖర్‌నారాయణ మాదిగ,ఉపాధ్యక్షుడుగా మహేష్‌బాబును మిగతా నాయకత్వంను ఎన్నుకోవడం జరిగిందని వివరించారు.అదే విధంగా ఎమ్మెస్పి ఆధ్యక్షునిగా చిలుక సామ్యూల్ మాదిగను,ఉపాధ్యక్షునిగా పెద్ద బాబును మిగతా నాయకత్వంను ఎన్నుకోవడం జరిగింది.మహిళ కమిటి ఆధ్యక్షురాలిగా దుగ్గే మయూరి మాదిగను,ఉపాధ్యక్షురాలుగా నాగలక్ష్మను మిగతా నాయకత్వంను ఏన్నుకోవడం జరిగిందని చెప్పారు.ఈ కమిటిల ఎన్నికలో శ్రీశైలం నియేజకవర్గం దండోరా సీనియర్ నాయకులు దర్గయ్యమాదిగ తదితరులు పాల్గోన్నారు.

## తిరుపతిని నూతన రైల్వేజోన్‌గా ప్రకటించాలి

**– బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో అని ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆపాలి – ఎంపీ, ఎమ్మెల్యేలకు సిపిఐ వినతి**



**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుతో పాటు తిరుపతి నూతన రైల్వేజోన్‌ను ప్రకటించి కరోనా కారణంగా రద్దు అయిన అన్ని ఎక్స్‌ప్రెస్‌లను బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లో అపేలాగున చర్యలు చేపట్టాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డికి సిపిఐ నాయకులు భార్గవ్ అధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎంతో మంది పేద విద్యార్థులు ఇతర ప్రాంతాలకు చదువులకు వెళ్లెందుకు ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే బేతంచెర్ల పారిశ్రామిక కేంద్రం కూడ కావడంతో వా వ్యాపారులు ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీటిని దృష్టిలోవుంచుకొని రైళ్ళలన్నింటిని అపేలాగ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ బైరెడ్డి శబరి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఇదివరకే ఈ విషయంపై రైల్వే అధికారరులతో చర్చించం జరిగిందని త్వరలోనే అన్నిరైళ్లు బేతంచెర్ల స్టేషన్‌లో అగేలాగు రైల్వే అధికారులతో మాట్లాడతామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉదయ్, భాస్కర్, దస్తగిరి, తిరుమలేష్ తదితరులున్నారు.

## 29న రాంపల్లిలో శ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం



**తుగ్గలి, జూన్ 27, ప్రభాతవార్త:** ఈ నెల 29 నుండి 30వ తేదీ వరకు మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో శ్రీశ్రీ కాశిరెడ్డి నాయన 20వ వార్షికోత్సవ వేడుకలు (ఆరాధన) అత్యంత వైభవంగా జరిపేందుకు ముమ్మురంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. 29న ఆదివారం ఉదయం ఏడు గంటలకు శ్రీగణపతి పూజ, శ్రీలక్ష్మినరసింహ్మస్వామి పూజలు, శ్రీకాశినాయన స్వామివారి పంచామృతాభిషేకం, 9గంటలకు శ్రీలక్ష్మినరసింహ్మస్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహాకులు తెలిపారు. అలాగే రాంపల్లి శ్రీను వారి చెక్క భజన బృందంచే గజ్జల మహోత్సవం,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పంచమాంకముల నాట్య ప్రదర్శించడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్న లాలప్ప స్వాముల వారికి 400 కేజీల లడ్డు ప్రసాదం ఇవ్వడం జరిగిందన్నారు.

**30న బండ లాగుడు పోటీలు:**

శ్రీకాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవం సందర్భంగా ఈ నెల 30న బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలో విజేత అయిన మొదటి వృషబాల యజమానులకు రూ. 40 వేలు నగదును టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, రెండవ బహుమతి రూ.30వేలు నగదును దబ్బల శీనయ్య, మూడో బహుమతి రూ.20 వేల నగదును ,నుగొండ్లరఫీ, నాలుగవవ బహుమతి రూ.15 వేలు నగదు మద్దికేర రామాంజనేయులు, చిట్యాల రామాంజనేయులు, ఐదవ బహుమతి రూ.10 వేల నగదును తాడూరు అరవ మధు, ఆరవ బహుమతి రూ.5 నగదునను కలచట్ల జయకృష్ణ అందజేస్తారని నిర్వాహాకులు తెలిపారు.

## బిజెపి గూటికి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు



**నందికొట్కూరు, జూన్ 27, ప్రభాతవార్త:** నంధ్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మనపాటి శ్రీనివాసగౌడ ఈ నెల 30న జిల్లాల బిజెపి అధ్యక్షులు డా.అభిరుచి మధు ఆధ్వర్యంలో బిజెపిలో చేరుతున్నట్లు గౌడ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంటే కాంగ్రెస్ పార్టీ అడ్డుకునే ప్రయత్నం సరికదన్నారు. దేశం మీద పాకిస్థాన్ ఉగ్రదాదుల దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని మోడీ పాకిస్తాన్కఉ బుద్ది చెబితే దానిని సమర్ధించకుండా కాంగ్రెస్ పెద్దలు విమర్శలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. నంద్యాల జిల్లా ఉపాధ్యాక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని ఇప్పటికే పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు సమాచారం ఇచ్చానని భారీ సంఖ్యలో తన అనుచరవర్గాలతో బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**ఆళ్లగడ్డ, జూన్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని విశ్వరూప నగర్, శ్రీకాళికామాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం వృక్షయజ్ఞ సొసైటి ఆధ్వర య్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం వృక్షయజ్ఞం సొసైటి అధ్యక్షు రాలు లావణ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అనా న్నరు. చెట్లను నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామన్నారు. ఈకార్యక్రమంలో శ్రీకాళికామాత ఆలయ మహిళా కమిటీ అధ్యక్షురాలు దురుగడ్డ అనురాధ, ఆలయ కమిటీ నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందును పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**– టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున**



**దేవనకొండ, జూన్27, ప్రభాతవార్త:** పాడి రైతులు మూగ జీవాలకు నట్టల మందును వేయించాలని టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలం లోని కప్పట్రాళ్ల గ్రామంలో మేకలు, గొర్రెలకు ప్రభుత్వం సరఫరా చేసిన నట్టల మందును వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి జూలై 10వ తేదీ వరకు నట్టల మందును ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ నట్టల మందు వల్ల మూగజీవాలకు ఎలాంటి జబ్బులు, వ్యాధులు సోకవన్నారు. ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వెంకటేష్, పశువైద్య సిబ్బంది, ఎల్ఎస్ఏజే భాస్కర్, సిబ్బంది, టీడీపీ నాయకులు పెద్ద కౌలుట్లయ్య, గొర్ల సుంకన్న, చెన్నప్ప, రవికుమార్, గిడ్డయ్య, చిన్నసుంకన్న, గొర్రెల యజమానులు, ఎల్లస్వామి, మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ రెవెన్యూ కార్యాలయంలో క్యాస్ట్ సర్టిఫికెట్‌లో గోల్‌మాల్



**పత్తికొండ, జూన్ 27, ప్రభాతవార్త:** పత్తికొండ రెవెన్యూ కార్యాలయంలో జారీ చేస్తున్న క్యాస్ట్ సర్టిఫికెట్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగు తున్నట్లుగా చర్చనీయాంశ మైంది. ఈబీసి, బీసిసి క్యాస్ట్ సర్టిఫికెట్లుపై తహసిల్దార్, వీఆర్వోలు నిర్లక్ష్యంగా బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ బీసిసి సర్టిఫికెట్లు జారి చేయడంలో అధికార్లకు ఎంత చేతులు తడిపితే అంత ఎలాంటి విచారణ చేయకుండా సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. దీంతో నిజమైన అర్హత ఉన్నవారు నష్టపోయేప్రమాదం ఉంది. ఓసీ సర్టిఫికెట్లు కొంత మంది పొందేక ఈథభ్యూసీ సర్టిఫెట్లు పొంది తమ ఉద్యోగాల కోసం అప్లై చేసుకోవడం జరుగుతుంది. క్యాటగిరి ప్రకారం పోష్టు తెచ్చుకోవడం కోసం కొంత మంది ప్రయత్నం చేస్తే పట్టణంలో ఉన్న వీఆర్వోలు తహసిల్దార్ విచారణ చేయకుండా సర్టిఫికెట్లు మంజూరు చేయడం దారుణం అని పలువురు విమర్శిస్తున్నారు. విచారణ చేయకుండా జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలతో డియస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించికొని డియస్సీ అర్హత పొందేందుకు అప్లై చేయడం జరిగింది. ఇలాంటి సర్టిఫికెట్లపై పూర్తిగా విచారణ చేసి అర్హత ఉన్నవారు నష్టపోకుండా చూడాలని ప్రతి సచివాలయంఒ విచారణ చేసి అక్రమ సర్టిఫికెట్లు తీసుకున్న వారిపై చర్యలుఏ తీసుకోవాలని పలువరు డిమాండ్ చేస్తున్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

**– ఎరువులు, విత్తనాలు కొంటే రశీదు తప్పనిసరిగా పొందాలి – ఏఓ ఉషారాణి**



**దేవనకొండ, జూన్27, ప్రభాతవార్త:** ఎరువులు, విత్తనాలు కొనే రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని ఏఓ ఉషారాణి సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన దేవనకొండలోని ఎరువలు దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల నిల్వలపై ఆరా తీశారు. ఎరువు మందులను రైతులకు లింక్ చేసి అమ్మకూడదన్నారు. దేవనకొండలోని ఫార్మర్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ షాపులో తనిఖీ చేయగా అనుమతి లేని ఎరువు మందులను సీజ్ చేసినట్లు చెప్పారు. వాటి విలువ రూ.5,62,820గా ఉందన్నారు. ఈమె వెంట ఏఈఓలు రంగన్న, అబ్దుల్ సలాం, రైతులు ఉన్నారు.

## కోసిగి తహాశీల్దార్‌గా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరణ..



**కోసిగి, జూన్ 27, ప్రభాతవార్త:** కోసిగి మండల మెజిస్ట్రేట్, తహాశీల్దార్‌గా వేణుగోపాల్ పదవి బాధ్యతలను స్వీకరించారు. కర్నూలు కలెక్టరేట్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న వేణుగోపాల్‌ను కోసిగి తహాశీల్దార్‌గా బదిలీ చేసారు..కాగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రుద్రగౌడ్‌ను ఆదోని పౌరసరఫరాల సంస్థ ఉప తహాశీల్దార్‌గా బదిలిపై వెళ్లడంతో ఈయన స్థానంలో వేణుగోపాల్ నియామకం జరిగింది. ఈ మేరకు శుక్రవారం తహాశీల్దార్‌గా కోసిగి రెవెన్యూ కార్యాలయంలో ఆయన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఆ వెంటనే గ్రామస్థాయి విఆర్‌వోలతో సమావేశం అయ్యారు. మండల, గ్రామాల పరిస్థితులను అడిగి తెలుసుకునా న్రు..ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.

## సంక్షేమం అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**– కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి – ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**కొత్తపల్లె, జూన్ 27, ప్రభాతవార్త:** సంక్షేమం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకీ తీసుకెళ్లాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రం కొత్తపల్లె రాజరాజేశ్వరీ పాఠశాలలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈంసదర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంచేపట్టిన నాటి నుండి పేదలకు ఇచ్చిన ప్రతిహామి నేరవేర్చామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన ప్రతిహామి నేరవేర్చిన ప్రభుత్వం టిడిపి అన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం కారణంగా రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మండలానికి దాదాపు రూ.2.80 కోట్లతో సీసీ రహదారులు నిర్మించామన్నారు. పేద ప్రజలకు రైతులకు అనునిత్యం అందుబాటులోఉండి పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో కొత్తపల్లె మండలం టిడిపి కంచుకోట అన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్తాయి నుంచి ప్రతికార్యకర్త కష్టపడి పనిచేసి అందరం టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. జూలై 2 నుంచి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అభివృద్ధి పనులను ఇంటింటికి తిరిగి వివరించాలన్నారు. ఈకార్యక్రమానికి తన రాజకీయ ప్రస్థానం అయిన మండలంలోని గువ్వలకుంట్ల నుండి శ్రీకారం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, టిడిపి మాజీ కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి, జడ్ వెంకటరెడ్డి, శివపురం సర్పంచ్ చంద్రశేఖర్‌యాదవ్, దుద్యాల వైస్ సర్పంచ్ మన్సూర్ బాషా, టిడిపి నాయకులుమోహన్‌యాదవ్, అమర్‌నాద్‌యాదవ్, మల్లారెడ్డి, రహింఖాన్, పి నారాయణ, పాల్గొన్నారు.

## వాసవీమాతకు పుష్పాలంకరణ

**బేతంచెర్ల, జూన్ 27, ప్రభాతవార్త:** ఆషాడమాసం ప్రారంభం కావడంతో స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకొని వాసవీమాతకు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం పుష్పాలంకరణ చేయడం జరిగింది. పుష్పయాగంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నియోజకర్గ ప్రజలకు మొహరం శుభాకాంక్షలు

**: రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్‌బాష**



**ఆత్మకూరు, జూన్27, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, రాజకీయ పార్టీ నాయకులకు మొహరం శుభాకాంక్షలు ఆత్మకూరు రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్‌బాష, కృషి పండ్ల తోటల సంఘం అధ్యక్షులు బైరాపురం మహబుబ్‌బాషాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్‌లోని మొదటి సంవత్సరం మొదటి నెలలో మొహరం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనది అన్నారు. ప్రవక్త మహమ్మద్ మనవడు ఇమామ్ హుసేన్, హసేన్ బలిదానాన్ని గౌరవించే సంతాప కాలంలో త్యాగం, భక్తి, విశ్వాసం ప్రకటించడమే మొహరం అని తెలిపారు. ఈ సమవేశంలో రైతులు మోమిన్ ఇసూప్, రాజామత్ ఇబ్రహీం, ఎం.ఇబ్రహీం, తలముడిపి గౌస్, సుబ్బరాయుడు, శివ తదితరులు పాల్గోన్నారు.

## నట్టల నివారణ మందును గొర్రెలకు తప్పని సరగా వేయించాలి

**– జిల్లా పశువైద్యాధికారి**



**గోనెగండ్ల, జూన్, 27, ప్రభాతవార్త :** గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను ఈసీజన్‌లో తప్పక వేయించాలని డాక్టర్.దుర్గ ప్రసన్న బాబు, జిల్లా గొ ర్రెల పెంపకం సహాకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,జిల్లా గొర్రెల అభివృద్ధి అధికారి డాక్టర్.రవిప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేముగోడు,గోనెగండ్ల గ్రామాలలోని మేకలు,గొర్రెలు,పొట్టేళ్లకు నట్టల నివారణ మందును వారు తాగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్‌లో మూగజీవాలకు పలు రకాల వ్యాధులు సోకుతాయని ఈ కారణంగా మూగజీవాలు మృతుచెందుతుంటాయి.కావున ముందుజాగ్రత్త చర్యగా రోగాలు సోకకుండా ఉండేందుకు గాను గొర్రె,మేకల యాజమానులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తాగించాలని కోరారు.అలాగే మూగజీవాలు యజమానులకు,పెంపకదారులకు మూగజీవాల పట్ల తీసుకోవాలసిన జాగ్రత్తలను తగిన సూచనలు ఇచ్చారు.అలాగే ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని కోరారు.ఈ కార్య క్రమంలో పశువైద్యాధికారులు రామచంద్ర,వెంకటేశ్వర్లు,వీరేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలంటు డీఈవోకి ఫిర్యాదు



**గోనెగండ్ల, జూన్, 27, ప్రభాతవార్త :** గోనెగండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులకు సీట్లు పంపిణీ విషయంలో అవినీతికి పాల్పడిందని ఆమెపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆర్‌పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి అఫ్రిద్, ఆర్‌యూఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) కు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మెరిట్ విద్యార్థులకు చేసిన అన్యాయం పై విద్యార్థి సంఘాల నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇందుకు డీఈవో స్పందించి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేస్తామని ప్రిన్సిపల్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ మెరిట్ వచ్చిన విద్యార్థులకు కాదని మార్కులు తక్కువ వచ్చిన విద్యార్థులకు సీట్లు ఇచ్చిదని వారన్నారు.మోడల్ స్కూల్‌లోని హస్టల్ విద్యార్థులకు సీట్లు కేటాయించే విషయంలో కూడా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తన ఇష్టాను సారంగా తనకు కావలసిన వ్యక్తులకు సీట్లు ఇచ్చారని వారు ఆరోపించారు. విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని వారన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..



**ఆదోని, జూన్ 27, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించాలని ఎపిడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో ఎమెల్యే పార్థసారథి కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఎమెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులు నాగరాజు, అధ్యక్షులు బసవరాజు,ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాల సమస్య చాలాయేళ్లుగా అపరిష్క ృతంగా ఉందని, ఎన్నికల సమయంలోనే జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రణాళికలో ప్రకటించడంతో అందరూఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.వారికి స్థలాల కేటాయింపు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించేందుకు వీలుగా ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. ఇళ్లు కట్టుకునేందుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గతంలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి స్థలాలు చూపలేదని, ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు కలెక్టర్ గుర్తించిన అక్రిడేషన్ కార్డు దార్లకు గత ప్రభుత్వంలో రైల్వే పాసు ఇవ్వకుండా కాలయాపనం చేశారని, కూటమి ప్రభుత్వంలోనైనా రైల్వే పాసును ఏర్పాటు చేసేలా రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు.. ఎమెల్యే పార్థసారథి సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎ పి డబ్ల్యూ జే ఫ్ నాయకులు మల్లికార్జున, యువరాజ్, బీమా మురళీకృష్ణ, ఖాన్, రఘునాథ్ రెడ్డి, సుంకన్న, వీరేష్, చంద్రయ్య, నరసింహులు, పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా వైకుంఠం జ్యోతి కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



**హోళగుంద, జూన్ 27, ప్రభాతవార్త:** ఆలూరు లోని వైకుంఠం జ్యోతి నీ స్వగృహంలో మర్యాదపూర్వక కలిసిన టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు హెబ్బటం నాగరాజు మల్లికార్జున టిడిపి యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి రారావి సిద్దు మర్యాదపూర్వ కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న విద్యారంగ సమస్య లపై చర్చించు కున్నామన్నారు. అనంతరం మండలం లో మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యను మరింత పటిష్టం చేయాలని కోరారు అలాగే మండల కేంద్రమైన హోళగుంద లోని నాలుగు మీడియం లలో కలిగి ఉన్న జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీ కవడంతో పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి వెంటనే వారి స్థానంలో వేరే ఉపాధ్యాయులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు అనంతరం వైకుంఠం జ్యోతి నివాసంలో హలహర్వి ఎస్సై మారుతి మర్యాదపూర్వకంగా కలిసిన వైకుంఠం యూత్ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరుతూ మరియు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలకు పరిష్కారం చూపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా వైకుంఠం యూత్ ల్యాబ్ గిరి వలిభాష నబి రసూల్ క్లస్టర్ బిజీ హళ్లి వీరేంద్ర దిడ్డి తిక్కస్వామి రారావి సిద్దు మరియు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగరాజ్ మల్లికార్జున పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రధాన రహదారులలో అక్రమకట్టడాలు తొగింపు



**నందికొట్కూరు, జూన్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రధాన రహదారులైన కె.జి.రోడ్డు, నంద్యాలరోడ్డు, పాతబస్టాండు ప్రాంతాలలో దుకాణాల వద్ద బిల్డింగుల వద్ద పరిధిదాటి నిర్మించిన వాటిని మున్సిపల్ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. కాలువలపైన కట్టడాలు చేయడంతో రోడ్డుకు ఇరువైపుల ద్విచక్రవాహనాలు నిలపడం వలన ట్రాఫిక్‌కు పాదాచారుకు తీవ్ర ఇబ్బందిగా మారడంతో అధికారులు స్పందించి ముందుగా సమాచారం ఇచ్చి తొలగింపు చేపట్టారు. పట్టణంలో పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యను తొలగించేందుకు అక్రమ కట్టడాలు తొలగిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా..

**సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలుపై జరిగే నేరాలపై విస్తృత అవగాహన...**



**నంద్యాల జూన్27 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. జల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిస్థాయిలో పోలీసుల సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు.ల్లా ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ల్లలపై జరిగే లైంగిక నేరాల నియంత్రణకు పోక్స్ యాక్ట్ గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు, ఈ చట్టం ప్రకారం బాలబాలికలపై ఎలాంటి లైంగిక దాడి, వేధింపులు చేసిన శిక్షార్హులు అవుతారని తెలియచేసారు.బర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఫేక్ లింక్స్, వీగిశి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత తిశిరీ ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.హిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా "శక్తి" మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు,ఈ యాప్ ద్వారా



అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు,ఇది 24/7 పనిచేస్తుంది. అత్యవసర సమయంలో బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు.హిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలి.జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా..

**ఆదోని జూన్ 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అన్నారు శుక్రవారం ఆదోని నియోజకవర్గం జేబీ గార్డెన్ నందు టిడిపి ముఖ్య నాయకుల సమావేశం లో నియోజకవర్గం అబ్జర్వర్ అయినటువంటి ఏపీ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి బూత్ నుంచి కుటుంబ సాధికారులు( కె ఎస్ ఎస్ ) మరియు గ్రామ కమిటీలు అలాగే పట్టణ కమిటీలు గ్రామ మరియు పట్టణ అధ్యక్షులను ఎలక్షన్ల రూపంలో



ఎన్నుకొనుటకు తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం ప్రతి ఒక్కరు పనిచేయాలని నాయకులందరూ కలిసి పనిచేయాలని ధర్మారం సుబ్బారెడ్డి సూచించారు.. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం 43 సంవత్సరాలుగా ఎత్తిన జెండా దింపకుండా పార్టీ లైన్ దాటకుండా నిరంతరం పార్టీ కోసం పని చేస్తూ పార్టీ అభివృద్ధికి పనిచేశానని అలాగే నియోజకవర్గంలో పార్టీ కొరకు కష్టపడిన ప్రతి నాయకుడు కార్యకర్తకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఇన్చార్జిగా తనపై ఉన్నదని ప్రతి నాయకుడికి కార్యకర్తకు న్యాయం జరిగేలా అబ్జర్వర్ గారి దృష్టి తీసుకెళ్లి పార్టీ దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని అదే విధంగా నియోజకవర్గంలోనే నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఒకే తాటిపై నడిచేందుకు అందరూ సహకరించాలని పార్టీ ఎవరికి ఏ బాధ్యత ఇచ్చిన క్రమశిక్షణతో పార్టీ లైన్ దాటకుండా అటు ప్రభుత్వానికి ఇటు పార్టీకి ప్రజలకు సేవలందించే విధంగా ముందుకు సాగాలని రాబోయే ఎలక్షన్లలో అన్ని గ్రామ మరియు పట్టణ ఎలక్షన్లలో కూట అభ్యర్థులు గెలిపించుకోవాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని అక్కడినటువంటి నాయకులను కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అలాగే క్లస్టర్ బూత్ యూనిట్ ఇన్చార్జి లు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా చెత్త రహితంగా రూపొందించడంలో బాధ్యతగా పనిచేయాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల జిల్లాను చెత్తరహితంగా రూపొందించడంలో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపిడిఓలు. ఈఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ 2025పై ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను పారిశుద్ధ్యపరంగా పరిశుభ్రంగా ఉండేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. అకాడమిక్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న గ్రామాలను పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న పారిశుద్ధ్యపనులను పరిశీలించి పరిశుభ్రంగా ఉన్న గ్రామాలకు ర్యాంకులు కేటాయిస్తామని తెలిపారు. ఇందుకు ఐఐఎంఎస్ డేటా నుంచి వారు ఎంపిక చేసుకున్న గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ అంశాలపై నిర్వహిస్తున్న కార్యకాలపాలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిశుభ్రతను బట్టి మార్కులు నిర్ణయిస్తారన్నారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో అమలు చేయాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ లలితాబాయి, డిప్యూటీ సిఇఓ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మనోహర్, డిఎల్‌పిఓ మంజులవాణి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును

**: పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్**



**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రన్యాయశాఖమైనార్టీసంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్ శుక్రవారం నంద్యాలలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన శీలంనిర్మలకు రూ.1.50 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నవారు, ప్రమాదాలకు గురైనపుడు వైద్యం చేయించుకోవడానికి స్థోమత లేని వారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికస్థోమత లేని వారు తన వద్దకు వచ్చి వారి పరిస్థితిని వివరించిన సందర్భంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించానన్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.50లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసినట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కొట్టాలశివనాగిరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళలను గౌరవించాలి-డియస్పీ



**– మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు**

**నందికొట్కూరు,జూన్ 27, ప్రభాతవార్త:**

సమాజంలో పట్టణ గ్రామీణణ ప్రాంతాలలో మహిళలను గౌరవించాల్సిన భాధ్యత అందరిపై ఉందని ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో మహిళలపై జరుగుతున్న ఆత్యారాలు నేరాలపై జిల్లా ఎస్పీ ఆధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు గ్రామస్తులకు రూరల్ సి.ఐ.సుబ్రమణ్యం, ఎస్సై తిరుపాల్ అవగాహన సదస్సు నిర్వహించారు. డియస్పీ మాట్లాడుతు యువన నగదు కోసం దొంగతనాలు, చైన్ స్నాచంగ్, చెడు వ్యసనాలకు గురై తప్పుదారి పడుతున్నారని వరిని సరైన మార్గంఓ నడిపించాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామాలలో అలలజడులు సృష్టిస్తూ శాంతిభధ్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అన్ని అన్ని నియోజకవర్గాల కన్న నందికొట్కూరు నియోజకవర్గం కులమతాలకు అతీతంగా అందరు కలిసి ఉంటారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలపై వెళ్ళే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే భాధ్యులని డియస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, మాజీ సర్పంచ్ కట్టా సత్యంరెడ్డి,పోలీసు సిబ్బంది,

# అర్హులైన వారందరికీ ఇంటి పట్టా మంజూరు చేయండి.

**: జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య**

**ఆదోని జూన్ 27 ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్స్ సంబంధిత అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య మరియు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇంటి పట్టా కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని దరఖాస్తులు అర్హులు ఉన్నారు అని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అర్హులైన వ్యక్తులకు ఇంటి పట్టా రూపంలో మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే దృష్టితో, అనుకూలమైన స్థలాలను వెంటనే గుర్తించి, అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు న్యాయంగా, పారదర్శకంగా, అర్హతల ప్రమాణాలు పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇంటి స్థలం లేని పేద కుటుంబాలకు భద్రత కలిగిన నివాసం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి ఒక్క అర్హునికి స్థలం మంజూరు చేయాలి అని తెలిపారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో ఇప్పటివరకు 1474 జాయింట్ ఎల్పిఎంలు గుర్తించగా, కేవలం 309 దరఖాస్తులు మాత్రమే అందాయని తెలిపారు. మిగిలిన దరఖాస్తులు జూన్ 30వ తేదీ లోపు పూర్తిచేయాలని తహశీల్దార్లకు ఆదేశించారు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 65 సంవత్సరాలు పైబడినవారికి మరియు దివ్యాంగులకు రేషన్ సరుకులను జూన్ 25 నుండి 30వ తేదీ లోపు డోర్ డెలివరీ చేయాలని పేర్కొన్నారు. డోర్ డెలివరీ ప్రక్రియలో ఎంతమందికి సరుకులు అందించామో, ఎంతమందికి వివిధ కారణాల చేత అందించలేక పోయామో వివరాలు సమగ్రంగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జూలై నెల రేషన్ సరుకుల పంపిణీ వంద శాతం పూర్తవలసినదిగా స్పష్టం చేశారు. కౌలు రైతు కార్డులపై కూడా సమీక్ష జరిగింది. గత



సంవత్సరం ఆదోని డివిజన్లో 10,500 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 1,100 కార్డులే నమోదు అయ్యాయని చెప్పారు. జూలై 15వ తేదీ లోపు రీన్యూవల్ మరియు కొత్త దరఖాస్తులు పూర్తి చేయాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ అధికారి బాలవర్ధరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ , డివిజన్లోని తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, గంగిరెడ్డి, ఆదోని వ్యవసాయ శాఖ అధికారి బాలవర్ధరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మురుగునీరు పోవడానికి కొత్తకాలువలు నిర్మించాలి

**కర్నూలు జూన్27 ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు నగరంలో33వార్డులో కల్లూరు ఎస్టేట్ లో మురుగునీరు పోవడానికి కొత్తకాలువలు నిర్మించాలని మరియు కొన్ని కాలువలను సరి చేయాలని. యిక్కడి ప్రజల ఆరోగ్యాలు కార్మికుల ఆరోగ్యాలు కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ పరిధిలో చెన్నమ్మ సర్కిల్ నుండి ముజఫర్ నగర్ పోవడానికి దారిలో భారత్ పెట్రోల్ బంక్ పక్కన ఎస్టేట్ పోవు మార్గంలో కాలువలు లేక మురుగునీరు రోడ్డు మీదకు వచ్చి కుంటల మారింది ఇక్కడ దుర్గంధం వెదజల్లుతుంది ఈ మార్గం లో నడవడం నేను కూడా దాడి సరిగ్గా లేదు ఒకవైపు మురికి కుంట మరి వైపు మురుగు నీరు నిలిచిందని ఇక్కడ కార్మికులు వ్యాపారస్తులు ఇంకా వివిధ రకాలుగా అక్కడ జీవనం సాగించేవారు ఆ మార్గం గుండా పోవటము రావటము జరుగుతుందని ఆ సందర్భంలో టూ వీలర్ మీద పోయేవాళ్లు కిందపడే



దెబ్బలు తగిలించుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని మరి కొన్ని సందర్భాల్లో ఆ కుంటలో పశువులు ఇరుక్కుపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని మురు గునీరు జనం మీద పడటం జరుగుతుందని ఆ మురుగునీరు బట్టలు మీద పడటం అలాగే కొన్ని సందర్భాలలో ఆ నీరు పడినప్పుడు చర్మం మీద దురదలు చర్మవ్యాధులు ఇతర వ్యాధులు రావడానికి కారణం అవుతున్నాయిని ఇక్కడ మురుగునీరు పోవడానికి పాతకాలవలు సరిచేసి మరియు కొత్త కాలువలు నిర్మించి ఇక్కడ పని చేస్తూ జీవిస్తున్న వారి (ప్రజల)ఆరోగ్యాలు కాపాడాలని దంభోళంశ్రీనివాసరావు కోరారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు రామాంజనేయులు రబియా మరియు కృష్ణ నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు

# షిరిడి అన్నదానానికి డోన్ భక్తుల.. భారీ వితరణ

**డోన్ జూన్ 27, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యస్థలమైన శిరిడీ సాయినాథుని సన్నిధిలో గురుపౌర్ణిమ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం ప్రతి ఏటా అనవాయితీగా వస్తోంది. దేశం నలుమూలల నుంచి లక్షలాదిమంది భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. జూలై 10వ తేదీ జరిగే ఈ ఏడాది గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మూడు రోజులపాటు అనంతపురం షిరిడి సాయిబాబా సేవా సమితి మహా అన్నదాన కార్యక్రమాన్ని శిరిడీలో పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. మహా అన్నదాన కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా డోన్ పట్టణానికి చెందిన షిరిడి సాయిబాబా భక్తులు ఖసంజీవిని మిత్ర బృందంఖ ఆధ్వర్యంలో అన్నదానానికి భారీగా తిండి వస్తువుల సేకరణ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. డోన్ పట్టణానికి చెందిన బాబా భక్తుల నుంచి బియ్యము, బ్యాళ్ళు, ఎండుకొబ్బరి, శెనగబేళ్లు, బెల్లము, రవ్వ తదితర లక్షకు పైగా విలువచేసే ఆహార వస్తువులను సేకరించి మినీ లారీ ద్వారా అనంతపురం సేవా సమితి



సభ్యులకు శుక్రవారం అందజేశారు. సుమారు 25 క్వింటాళ్ల బియ్యం పదికింటల బెల్లం రెండు క్వింటాల బాలు రవ్వ సెనగబేళ్లు తదితర వస్తువులు సేకరించిన మిత్ర బృందం సభ్యులను అనంతపురం సేవా సమితి సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో సంజీవిని మిత్ర బృందం సభ్యులు సురేష్ గౌడ్, సందు నాగరాజు, చిట్యాల లోకేష్ గౌడ్, ఏనుగమర్రి భాస్కర్ గౌడ్, కమలాపురం బొబ్బల శివరామిరెడ్డి ల ఆధ్వర్యంలో తారకరామా నగర్ కు చెందిన ఎద్దిపింట రంగయ్య, దొరపల్లి నాగరాజు, చాకలి వెంకటేష్, సాయినందన్ కాలనీ మనోజ్ గౌడ్, దారా గోపికృష్ణ, కరణం పందరి, కరణం పృత్విరాజ్, ధర్మారం ఆచారి ,సిమెంట్ షాపు టిఆర్ నగర్ మధు, కమలాపురం నాగరాజు, పుట్లూరు సీను, ఆర్మీ బలరాం తదితరులు ఈ సేవా కార్యక్రమాన్ని క్రియాశీలకంగా చేపట్టారు.

# మునగాల రామ సుబ్బారెడ్డి హత్యను ఖండిస్తున్నా..

**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల జిల్లా మహానంది మండలం మసీదు పురం గ్రామానికి చెందిన మునగాల రామ సుబ్బారెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్రంగా ఖండించారు. మునగాల రామ సుబ్బారెడ్డి మృతి ముమ్మాటికి హత్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు హత్య ఘటనపై న్యాయం కోరుతూ శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు...మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ... మహానంది మండలం మసీదు పురం గ్రామానికి చెందిన మునగాల రామ సుబ్బారెడ్డిని దారుణంగా హత్య చేశారని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనికంతటికీ కారణం మద్యం అని, మద్యం ఏరులై పారుతున్నదని, స్త్రీ లకు రక్షణ లేదని, రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం అత్యాచారాలు, అఘాయిత్యాలు, మార్డర్లు, మానభంగాలు జరుగుతున్నాయన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఇప్పటికే మూడు దారుణ హత్యలు జరిగాయన్నారు. మునగాల రామ సుబ్బారెడ్డి హత్యను నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలని దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే హత్యలకు కారణమైన మద్యాన్ని రూపుమాపుతారా? కొనసాగిస్తారా? కూటమి ప్రభుత్వం చెప్పాలన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**– ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు రూరల్, జూన్ 27, ప్రభాతవార్తః**

జూలై 2 నుండి ప్రభుత్వ పథకాలు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్‌లు, నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. పాములపాడు మండల కేంద్రంలో టిడిపి నాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్య క్రమానికి ఎమ్మెల్యే హాజరయి నాయకులకు, కార్యకర్తలకు సూచనలుచేశారు. ప్రభుత్వ సంవత్సర పాలనలో చేసిన అభివృద్ధిని ప్రతి కుటుంబానికి ఇస్తున్న సంక్షేమ పతకాలను రాబోయే నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం చేసే పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, మహానంది మండల టిడిపి పరిశీలకులు హరినాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, మండల నాయకులు వెంకటేశ్వర్‌రావు,గోవిందు, చంద్రశేఖర్, పూసల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో పీర్ల పండగ వాయిదా

**ప్యాపిలి జూన్27ప్రభాతవార్త:**



ముజావర్ ఖాజా బందే నమాజ్ పీర్ల ముజావర్ బెస్త బందప్ప (75) అనారోగ్యంతో మృతి చెందడం వల్ల ప్యాపిలి పట్టణంలో పీర్ల పండగ వాయిదా వేశారు. ఖాజా బందే నమాజ్ పీర్ల జావిడిపై కలశం గోపురంపై పెట్టడంతో బెస్త బందప్ప ముజావర్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని స్థానికులు తెలిపారు. ఖాజా బందే నమాజ్ పీర్లు పండగ రంగరంగ వైభవంగా జరుగుతుంది.ఖాజా బంధ నమాజ్ పీర్ల పండగకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి మొక్కుబడులుగా వెండి, చక్కెర, బెల్లం, డబ్బులు, భక్తితో సమర్పిస్తారు. జూలై 11 నుండి 21 వరకు మొహర్రం పండుగను నిర్వహిస్తామని పెద్దలు తెలిపారు.16న ఐదు రోజుల సరిగేత్తు, 18న చిన్న సరిగేత్తు, 20న పెద్ద సరిగేత్తు, 21న మొహర్రం వేడుకలను నిర్వహించాలని నిర్ణయించినట్లు పెద్దలు బో రెడ్డి పుల్లారెడ్డి, గి. శ్రీనివాసులు, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, సింగల్ విండో రాంచంద్రారెడ్డి, బో రెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు పేర్కొన్నారు. మొహర్రం వేడుకలలో పాల్గొని సేవలు చేయాలని కోరారు.

## సర్వనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**– నంద్యాల బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు**



**నంద్యాల, జూన్ 27, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల-గిద్దలూరు రహదారిలో ఉన్న సర్వనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు అన్నారు. ఆయన శుక్రవారం ఆర్అండ్‌బి అధికారి సుబ్బరాయుడు, అటవీ అధికారులతో కలిసి సర్వనరసింహస్వామిని దర్శించి ఆలయం వద్ద ఆగిన పనులను పరిశీలించారు.అనంతరం అభిరుచి మధు మాట్లాడుతూ వైకాపా హయాంలో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరుకాగా పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేశారన్నారు. మౌలికవసతులు లేకపోవడంతో క్షేత్రానికి భారీసంఖ్యలో భక్తులు రావడం లేదన్నారు. ఆలయంలో కొన్ని సమస్యలను గురి ్తంచామన్నారు. దేవాలయ అభివృద్ధి అంశాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతామన్నారు. హిందూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అభిరుచి మధు తెలిపారు.

## బాధితకుటుంబానికి మాజీ ఎంఎల్ఏ గంగుల ఆర్థికసాయం

**చాగలమర్రి, జూన్ 27, ప్రభాతవార్త**

మండలంలోని చెంచుగూడెంలో ఈనెల 15న విద్యుదాఘాతంతో సంభవించిన అగ్నిప్రమాదంలో మల్కిమహేంద్రకు చెందిన గుడిసె దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి శుక్రవారం చెంచుగూడెంను సందర్శించి అగ్నిప్రమాద వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరపున రూ.35వేల ఆర్థికసాయాన్ని, నిత్యావసర సరకులను అందజేశారు. ఈ ప్రమాద విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పక్కాగృహం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలీశ్వరరెడ్డి, వైకాపా నాయకులు జిల్లాసేవాదళ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, జిల్లాసేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, మురళి, వీరయ్య, శ్రీధర్, శేషురమేష్, రవి, రెహమాన్, దస్తగిరి, అంకాళ్‌రెడ్డి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ సమావేశం

**– పార్టీ సంస్థాగత కమిటీల నియామక కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్స్**

**మంత్రాలయం, జూన్27, ప్రభాతవార్త;** మంత్రాలయం టీడీపీ పార్టీ సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియ కార్యక్రమం ఏర్పాటు చేసి ఇప్పటివరకు గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా చేసిన కమిటీలను పరిశలించి పార్టీ గుర్తింపునకు, గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలను గుర్తించి, వారికి గుర్తింపు ఇవ్వాలని టీడీపీ హైకమాండ్ చర్యలు తీసుకుంటుందని టీడీపీ పార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మంత్రాలయంలో పార్టీ సంస్థాగత కమిటీల నియామక కార్యక్రమంలో పార్టీ అబ్జర్వర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే కాలంలో ఏ ఎన్నిక వచ్చినా ప్రతి గ్రామంలో టీడీపీ జెండాను ఎగురవేసి గ్రామ, మండల, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమాకాంత్‌రెడ్డి, ముత్తురెడ్డి, రామిరెడ్డి, అడివప్పగౌడ్, ఈరన్న, యేసేబు, వెంకటపతిరాజు, టిప్పుసుల్తాన్, మల్లికార్జున, గోపాల్, హనుమంతు, కురువ వీరేష్, లక్ష్మయ్య, అయ్యన్న, రామలింగ, యువ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, తాయన్న, రామన్న, అంబరేష్ తదితరులు పాల్గొన్నారు.

